



# Dr.PRK పవర్

పోరాడితే పోయిదేమి లేదు బానిస సంకెళ్ళు తప్ప



రామకృష్ణ హాస్పిటల్స్

పక్షవాతం, డిస్క్ సమస్యలు, నడుమునొప్పి, మెడ నొప్పులకు పూర్తి చికిత్స కలదు.

నిరుపేదలకు ఉచిత వైద్యం

రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్

విజయ టాకీస్ దగ్గర, హనుమాన్ టెంపుల్ లైన్, హనుమకొండ

సెల్: 9849485100



సంపుటి : 01 సంచిక : 355 | శనివారం 3 అక్టోబర్ 2026 | పేజీలు : 4 | వెల : 4


# రాష్ట్రవ్యాప్తంగా
# సెంట్రల్ కిచెన్ల ఏర్పాటు

- విద్యార్థుల కోసం ప్రతిష్టాత్మక బ్రేక్‌ఫాస్ట్ పథకం
- డిసెంబర్ 9 నుంచి ప్రభుత్వ స్కూళ్లలో అమలు
- సరికొత్త కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం
- కమ్యూనిటీ కిచెన్ల ఏర్పాటుకు సంస్థల సాయం
- నిత్యం 25 లక్షల మందికి పౌష్టికాహార టిఫిన్
- పలు సంస్థలతో సీఎం సమక్షంలో ఒప్పందం





**హైదరాబాద్, పవర్ న్యూస్**

తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని విస్తరించనుంది. డిసెంబర్ 9వ తేదీన అన్ని జిల్లాల్లో సెంట్రల్ కిచెన్స్ సేవలను ప్రారంభించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ బృహత్తర కార్యక్రమం ద్వారా ప్రతిరోజూ 25 లక్షల మందికి పైగా విద్యార్థులకు ఉదయం వేళ బలవర్ధకమైన, పరిశుభ్రమైన అల్పాహారం లభిస్తుంది. నవంబర్ 30 నాటికి వంటశాలల నిర్మాణ పనులన్నీ పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి. ఆహార నాణ్యత, పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించేందుకు ఈ కిచెన్లను హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానిస్తారు. పిల్లలకు అందించే ఆహారంలో ఉండే క్యాలరీల స్థాయిని ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా రోజువారీగా ట్రాక్ చేస్తారు. స్థానిక ఆహారపు అలవాట్లను గౌరవిస్తూనే సంపూర్ణ పోషకాలతో కూడిన మెనూను ఖరారు చేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉదయం అల్పాహారం అందించే బృహత్తర ప్రాజెక్టు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో హరేకృష్ణ మూవ్‌మెంట్ ఫౌండేషన్‌తో జున్నా సోలార్ సిస్టమ్స్, చైన్ ల్యాబ్స్ ఇండియా సంస్థలు అధికారిక ఒప్పందం కుదుర్చుకున్నాయి. నాగర్‌కర్నూల్ సెంట్రలైజ్డ్ కిచెన్ నిర్మాణం కోసం జున్నా సోలార్ సీఎండీ శేఖర్ రెడ్డి, సీఈఓ అనిల్ బాబు రూ. 5.17 కోట్ల చెక్కును అందించారు. వికారాబాద్



## ఎన్నికల సంఘం
# కీలక నిర్ణయం

### సర్‌లో తొలగించిన అర్హులకు ఓటు
### స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని ఆదేశాలు

**హైదరాబాద్, పవర్ న్యూస్**

ఎస్ఐఆర్‌పై వివాదం వేళ కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఓటర్ల జాబితా సవరణ పూర్తైన ప్రాంతాలలో తొలగించిన, విస్మరించిన అర్హులైన కొత్త ఓటర్లను తక్షణమే ఓటరు జాబితాలో చేర్చేందుకు ఒక ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభించాలని రాష్ట్ర ఎన్నికల అధికారులను ఆదేశించింది. దీంతో తాజాగా సర్ ప్రక్రియలో తొలగించిన ఓట్లు మళ్లీ ఓటర్ల జాబితాలో చేరనున్నాయి. అలాగే కొత్తగా 18 ఏళ్లు నిండినవారు తొలిసారి ఓటు నమోదు చేసుకునేందుకు అవకాశం లభించనుంది. ఎస్ఐఆర్ ప్రక్రియపై దేశవ్యాప్త ఆందోళనలు, నిరసనల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం దిగొచ్చింది. చట్ట విరుద్ధంగా ఓట్ల తొలగింపు, కొత్త ఓటర్ల నమోదులో అవకతవకలు జరిగాయంటూ సర్ ప్రక్రియను యువత, ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో వ్యతిరేకించడంతో ఈసీ గతంలో తీసుకున్న నిర్ణయాలను ఒక్కొక్కటిగా వెనక్కి తీసుకుంటోంది. ఇటీవల ఫారం-6 రూల్స్‌లో మార్పులు చేసింది.

**ఇదొక నిరంతర ప్రక్రియ : కేంద్ర ఎన్నికల సంఘం**

ఓటర్ల నమోదు అనేది ఒక నిరంతర ప్రక్రియ అని కేంద్ర ఎన్నికల సంఘం అభిప్రాయపడింది. ఎస్ఐఆర్ సమయంలో ఓటు నమోదు చేయలేదనే కారణంతో ఏ ఒక్క అర్హత గల పౌరుడి ఓటు హక్కును కూడా హరించకూడదని పేర్కొంది.

## గవర్నర్ కోటాలో డా. పెరుమాండ్ల రామకృష్ణ మాదిగకు ఎమ్మెల్సీ అవకాశం ఇవ్వాలి

**- రేగుంట సునీల్ మాదిగ రాష్ట్ర అధ్యక్షులు**

(హైదరాబాద్ -- పవర్ దినపత్రిక, అక్టోబర్ 02, 2026)



మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట సునీల్ మాదిగ హైదరాబాద్‌లో ఒక ప్రకటనలో మాట్లాడుతూ, మాదిగ సామాజిక వర్గానికి రాజకీయ ప్రాతినిధ్యం పెంచే దిశగా గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ప్రముఖ వైద్యులు, ప్రజాసేవకులు డా. పెరుమాండ్ల రామకృష్ణకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి, కాంగ్రెస్ అధిష్టానం పెద్దలకు విజ్ఞప్తి చేశారు.ఎన్ఎస్‌యూఐ నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా తన రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన డా. రామకృష్ణ, ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ ప్రజా సమస్యలు, దళిత--బహుజన సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్నారని రేగుంట సునీల్ మాదిగ తెలిపారు. ఎంఎల్సీ మరియు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ కోసం 30 ముప్పై మంది మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు ఎంఎల్సీలు లేఖలు ఇచ్చారు . గత ప్రభుత్వ హయాంలో ఎన్ని కేసులు ఎదురైనా పార్టీ మారకుండా కాంగ్రెస్‌లోనే కొనసాగారని పేర్కొన్నారు.

గత ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో తనకు టికెట్ అవకాశం లేకపోయినా, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి తనకు టికెట్ వచ్చినప్పుడు ఎంత కష్టపడతారో అదే స్థాయిలో కష్టపడి పనిచేసి కీలక పాత్ర పోషించారని తెలిపారు. పార్టీ పట్ల ఆయనకున్న నిబద్ధతను కాంగ్రెస్ నాయకత్వం గుర్తించాలని కోరారు.రామకృష్ణ చారిటబుల్ ట్రస్టు ద్వారా పేదలు, బలహీన వర్గాలకు నిరంతరం వైద్య, సామాజిక సేవలు అందిస్తూ "పేదోళ్ల డాక్టర్"గా గుర్తింపు పొందారని తెలిపారు. ప్రజాసేవకు అంకితమై హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలోని ఉద్యోగానికి సైతం రాజీనామా చేసి సేవా కార్యక్రమాల్లో కొనసాగుతున్నారని పేర్కొన్నారు. ఆయన సేవలకు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలోనే కాకుండా విదేశాల నుంచి కూడా పలు సామాజిక సేవా అవార్డులు లభించాయని తెలిపారు.వైద్య రంగంలో అనుభవంతో పాటు ప్రజా సమస్యలపై ఉద్యమకారుడిగా, దళిత--బహుజన వర్గాల గొంతుకగా పనిచేస్తున్న డా. రామకృష్ణకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అవకాశం కల్పిస్తే మాదిగలతో పాటు పేదలు, దళిత--బహుజన వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం లభించినట్లవుతుందని రేగుంట సునీల్ మాదిగ పేర్కొన్నారు.కావున గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు మరియు కాంగ్రెస్ అధిష్టానం పెద్దలు డా. పెరుమాండ్ల రామకృష్ణ సేవలు, పార్టీ పట్ల ఆయన నిబద్ధతను పరిగణనలోకి తీసుకొని గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట సునీల్ మాదిగ విజ్ఞప్తి చేశారు.

## బాపూ ఘాట్‌లో మహాత్మా గాంధీకి నివాళులర్పించిన గవర్నర్ మరియు ముఖ్యమంత్రి

(హైదరాబాద్ -- పవర్ దినపత్రిక, అక్టోబర్ 02, 2026)



జాతిపిత మహాత్మా గాంధీ గారి జయంతి సందర్భంగా లంగర్‌హౌస్‌లోని బాపూ ఘాట్‌లో రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా గారితో కలిసి ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహాత్ముడి విగ్రహానికి పుష్పాంజలి ఘటించి, అక్కడ నిర్వహించిన సర్వమత ప్రార్థనల్లో వారు పాల్గొన్నారు.అనంతరం బాపూ ఘాట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ మ్యూజియంను గవర్నర్ గారితో కలిసి ముఖ్యమంత్రి గారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు, మంత్రులు పొన్నం ప్రభాకర్ గారు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారు, మహమ్మద్ అజారుద్దీన్ గారు, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు గద్వాల విజయలక్ష్మి గారు పాల్గొన్నారు.ఈ వేడుకల్లో ప్రభుత్వ సలహాదారులు వీ హనుమంత రావు గారు, హర్కర వేణుగోపాల్ గారు, ప్రభుత్వ విప్‌లు అద్దంకి దయాకర్ గారు, రామచంద్ర నాయక్ గారు, ఎమ్మెల్సీ, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ గారితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు గారు, డీజీపీ సీవీ ఆనంద్ గారు మరియు పలువురు ప్రభుత్వ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## ఉద్యోగ నియామకాల్లో హైదరాబాద్ దేశంలోనే టాప్!

**హైదరాబాద్, పవర్ న్యూస్**



దేశంలోని ఇతర ప్రధాన మెట్రో నగరాల కంటే 'వైట్ కాలర్' (ఆఫీస్) ఉద్యోగ నియామకాల్లో హైదరాబాద్ అగ్రస్థానంలో నిలిచింది. ప్రముఖ జాబ్ పోర్టల్ 'నౌకరి.కామ్' విడుదల చేసిన తాజా 'జాబ్‌స్పీక్' నివేదిక ప్రకారం, గత ఏడాదితో పోలిస్తే ఈ సెప్టెంబర్‌లో హైదరాబాద్‌లో నియామకాలు 9 శాతం వృద్ధిని సాధించాయి. ఇదే సమయంలో జాతీయస్థాయిలో నియామకాల వృద్ధి కేవలం 2 శాతంగానే నమోదవడం గమనార్హం.నౌకరి నివేదిక ప్రకారం, హైదరాబాద్ (9%) తర్వాత చెన్నై (6%), బెంగళూరు (4%), కోల్‌కతా (4%) నగరాలు సానుకూల వృద్ధిని కనబరిచాయి. పుణెలో నియామకాలు స్థిరంగా కొనసాగుతుండగా, దేశ ఆర్థిక రాజధాని ముంబైతో పాటు దేశ రాజధాని ప్రాంతం (ఢిల్లీ-ఎన్‌సీఆర్)లో ఉద్యోగ అవకాశాలు 6 శాతం మేర క్షీణించాయి.

# గాంధీజీ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు నాయిని, కేఆర్ నాగరాజు, కలెక్టర్లు, డీసీసీ అధ్యక్షులు ఇనగల వెంకట్రామ్ రెడ్డి మరియు ప్రజాప్రతినిధులు

(హనుమకొండ -- పవర్ దినపత్రిక, అక్టోబర్ 02, 2026)



మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలను పురస్కరించుకుని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇనగల వెంకట్రామ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇనగల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ, మహాత్మా గాంధీ చూపిన అహింస, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఆచరించాలని, దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను ఎప్పటికీ మరువకూడదని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మరియు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ముఖ్య అతిథులుగా పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పబ్లిక్ గార్డెన్స్‌లోని మహాత్మా గాంధీ విగ్రహానికి జిల్లా కలెక్టర్లు చాహత్ బాజ్‌పాయ్, సత్య శారదలతో పాటు డీసీసీ అధ్యక్షులు ఇనగల వెంకట్రామ్ రెడ్డి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు మరియు ఇతర ప్రజాప్రతినిధులు కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, మహాత్మా గాంధీ దేశానికి సత్యం, అహింస, శాంతి, ఐక్యత మార్గాలను చూపించిన మహనీయుడని అన్నారు. ప్రజలందరూ ఐక్యంగా ఉంటే ఎలాంటి లక్ష్యాన్నైనా సాధించగలమనే నమ్మకాన్ని గాంధీజీ దేశ ప్రజల్లో కల్పించారని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన పోరాటం, ఆయన త్యాగాలు భారత ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని తెలిపారు.

అయితే ప్రస్తుతం బీజేపీ పార్టీ గాంధీజీని తక్కువ చేసి చూపించే విధంగా ప్రచారం చేయడం సరైన పద్ధతి కాదని ఎమ్మెల్యే నాయిని అన్నారు. గాంధీజీ విగ్రహాలకు నివాళులు అర్పిస్తూ మరోవైపు సోషల్ మీడియా, యూట్యూబ్ వేదికలలో గాంధీ కంటే గాడ్సే గొప్పవారిగా చూపించే ప్రయత్నాలు చేయడం బాధాకరమని పేర్కొన్నారు. దేశం కోసం గాంధీజీ చేసిన సేవలను ఎవరెన్ని విధాలుగా ప్రచారం చేసినా చరిత్ర నుంచి చెరిపివేయడం సాధ్యం కాదన్నారు. దేశం కోసం త్యాగాలు చేసిన మహనీయుల చరిత్రను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, గాంధీజీ ఆశయాలను కాపాడేందుకు అందరూ కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి నిరాడంబరత, దేశభక్తి, కర్తవ్యనిబద్ధతకు ప్రతీకగా నిలిచారని కొనియాడుతూ, వారి జీవితాలను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు ఇనగల వెంకట్రామ్ రెడ్డి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్లు చాహత్ బాజ్‌పాయ్, సత్య శారద, పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ పులి ప్రియాంక, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ శ్రేణులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ చూపిన మార్గంలో నడవాలి

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

(హనుమకొండ -- పవర్ దినపత్రిక, అక్టోబర్ 02, 2026)



మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలను పురస్కరించుకుని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇనగల వెంకట్రామ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మరియు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పబ్లిక్ గార్డెన్స్‌లోని మహాత్మా గాంధీ విగ్రహానికి జిల్లా కలెక్టర్లు చాహత్ బాజ్‌పాయ్, సత్య శారదలతో కలిసి ఎమ్మెల్యేలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, మహాత్మా గాంధీ దేశానికి సత్యం, అహింస, శాంతి, ఐక్యత మార్గాలను చూపించిన మహనీయుడని అన్నారు. ప్రజలందరూ ఐక్యంగా ఉంటే ఎలాంటి లక్ష్యాన్నైనా సాధించగలమనే నమ్మకాన్ని గాంధీజీ దేశ ప్రజల్లో కల్పించారని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన పోరాటం, ఆయన త్యాగాలు భారత ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని తెలిపారు. అయితే ప్రస్తుతం బీజేపీ పార్టీ గాంధీజీని తక్కువ చేసి చూపించే విధంగా ప్రచారం చేయడం సరైన పద్ధతి కాదని ఎమ్మెల్యే నాయిని అన్నారు. గాంధీజీ విగ్రహాలకు నివాళులు అర్పిస్తూ మరోవైపు సోషల్ మీడియా, యూట్యూబ్ వేదికలలో గాంధీ కంటే గాడ్సే గొప్పవారిగా చూపించే ప్రయత్నాలు చేయడం బాధాకరమని పేర్కొన్నారు. దేశం కోసం గాంధీజీ చేసిన సేవలను ఎవరెన్ని విధాలుగా ప్రచారం చేసినా చరిత్ర నుంచి చెరిపివేయడం సాధ్యం కాదన్నారు. దేశం కోసం త్యాగాలు చేసిన మహనీయుల చరిత్రను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, గాంధీజీ ఆశయాలను కాపాడేందుకు అందరూ కృషి చేయాలని సూచించారు.

అదేవిధంగా మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి నిరాడంబరత, దేశభక్తి, కర్తవ్యనిబద్ధతకు ప్రతీకగా నిలిచారని కొనియాడుతూ, వారి జీవితాలను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ పులి ప్రియాంక, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కుంకుమేశ్వర ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

(పరకాల -- పవర్ దినపత్రిక, అక్టోబర్ 02, 2026)

పరకాల పట్టణంలోని శ్రీ భవానీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించిన దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతకు ముందు దేవాలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన దేవాలయ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావుతో పాటు కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, ఆలయ చైర్మన్, కమిటీ సభ్యులు పదవులను లాభాపేక్ష లేకుండా సేవా దృక్పథంతో, భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని సూచించారు. భక్తుల సౌకర్యాలు, ఆలయ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ సమష్టిగా పనిచేయాలని అన్నారు. శ్రీ కుంకుమేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కోసం రూ.5 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన జరిగిందని, అలాగే ఆలయానికి సంబంధించిన 4.11 ఎకరాల భూమిని సాధించామని తెలిపారు.



ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. మహా రుద్రయాగం, హిందూ సమ్మేళనం, కార్తీక మాస ఉత్సవాలను ఘనంగా నిర్వహించామని, ఇటీవల కంచి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి స్వామివారిని కలిసి ఆలయ కుంభాభిషేకం నిర్వహణపై చర్చించామని, త్వరలోనే కుంభాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పరకాల నియోజకవర్గ ప్రజలందరిపై శ్రీ భవానీ కుంకుమేశ్వర స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.



## ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యేలు నాయిని, కేఆర్ నాగరాజు, డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

(హనుమకొండ -- పవర్ దినపత్రిక, అక్టోబర్ 02, 2026)

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 58వ డివిజన్ రోజ్ గార్డెన్‌లో వడ్డేపల్లి దళిత సంక్షేమ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఫాదర్ కొలంబో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ మరియు మెడికర్ హాస్పిటల్ వారిచే ఏర్పాటుచేసిన ఉచిత మెడికల్ మెగా హెల్త్ క్యాంప్‌ను శుక్రవారం రోజున వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కేఆర్ నాగరాజు, డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.

157వ మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, గాంధీ జయంతిని కేవలం జయంతి కార్యక్రమంగా కాకుండా ప్రజలకు సేవ చేసే రోజుగా నిర్వహించడం అభినందనీయమన్నారు. గాంధీజీ చూపిన శాంతి, అహింస, సేవా మార్గాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మహాత్మా గాంధీతో పాటు ఆయన కుటుంబం దేశం కోసం చేసిన త్యాగాలు, సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, రక్తదాన శిబిరాలు, వైద్య శిబిరాలు, పేదలకు సహాయ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సమాజానికి మేలు చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు అవసరమైన సమయంలో తమ వంతు సహాయం అందించడమే నిజమైన ప్రజాసేవ అని ఎమ్మెల్యే నాయిని అన్నారు. వడ్డేపల్లి దళిత సంక్షేమ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల ఆయన అభినందనలు తెలిపారు. భవిష్యత్తులోనూ ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సుధాకర్, మాజీ కార్పొరేటర్ నాగరాజు, నాయకులు రవీందర్, మేరీ, దామోదర్, వైద్య సంస్థల డైరెక్టర్లు, వైద్యులు, సిబ్బంది, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వడ్డేపల్లి దళిత సంక్షేమ గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి

(



హనుమకొండ -- పవర్ దినపత్రిక, అక్టోబర్ 02, 2026)

పరకాల పట్టణంలోని అమరవీరుల మైదానం (స్మారక భవనం) చాపల బండ యందు నిర్వహించిన జాతిపిత మహాత్మా గాంధీ గారి జయంతి వేడుకల్లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు పాల్గొన్నారు. అనంతరం గాంధీ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, సత్యం, అహింస, శాంతి, సేవ అనే మహాత్మా గాంధీజీ చూపిన మార్గాలు నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. గాంధీజీ గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.

# దసరా నాటికి అమ్మవారి రథం ప్రారంభం

## కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

(హనుమకొండ -- పవర్ దినపత్రిక, అక్టోబర్ 02, 2026)

దసరా పర్వదినం నాటికి భద్రకాళి అమ్మవారి రథాన్ని భక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భద్రకాళి ఆలయ పరిసరాల్లో కొనసాగుతున్న మాడవీధుల నిర్మాణ పనులను వారు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. తొలుత భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పరిసరాల్లో నిర్మాణంలో ఉన్న మాడవీధులు, అమ్మవారి రథం పనులను పరిశీలించారు. దసరా ఉత్సవాల సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చే అవకాశం ఉన్నందున పనులను నాణ్యతా ప్రమాణాలతో, వేగంగా పూర్తి చేయాలని



అధికారులకు సూచించారు. అమ్మవారి రథానికి సంబంధించిన పనులు తుది దశకు చేరుకున్నాయని, కళాకారులు రథానికి తుదిమెరుగులు దిద్దుతున్నారని తెలిపారు. దసరా నాటికి రథాన్ని సిద్ధం చేసి ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. మాడవీధుల నిర్మాణం పూర్తయితే ఆలయానికి వచ్చే భక్తులకు మరింత సౌకర్యం కలగడంతో పాటు ఉత్సవాల నిర్వహణకు అనుకూలంగా ఉంటుందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. భక్తుల సౌకర్యం, ఆలయ ప్రాశస్త్యాన్ని దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతి, మిగిలి ఉన్న పనులు, దసరా ఉత్సవాల నాటికి పూర్తి చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేసేందుకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కూడా (ఖఖణూ) అధికారులు అజిత్ రెడ్డి, భీమ్ రావు, ఆలయ ఈఓ సునీత, స్థానిక నాయకులు బోడ డిన్న, డివిజన్ అధ్యక్షులు సమద్, మాజీ అధ్యక్షులు సంగీత, గోల్కొండ సాంబయ్య, క్రాంతి కుమార్, శివ, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ గారికి కృతజ్ఞత కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు

## గండ్ర జ్యోతి

(ములుగు జిల్లా -- పవర్ దినపత్రిక, అక్టోబర్ 02, 2026)




ములుగు జిల్లా మల్లంపల్లి మండలం భాగ్య తండాలో నాడు జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి ఓ పేదింటి ఆడబిడ్డ వివాహం ఆగిపోయిన విషాద సంఘటనను దృష్టిలో ఉంచుకుని, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 2014 అక్టోబర్ 2న కళ్యాణ లక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టి ఎంతో మంది ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించినందుకు కృతజ్ఞతగా నిర్వహించిన కేసీఆర్ గారికి కృతజ్ఞత సభా కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ మాలోతు కవిత, మాజీ చీఫ్ విప్, ఎమ్మెల్యే గొంగిడి సునీత, పార్టీ రాష్ట్ర తొలి మహిళా అధ్యక్షురాలు తుల ఉమ, వరంగల్ జిల్లా జడ్పీ మాజీ చైర్‌పర్సన్, భూపాలపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, మాజీ జడ్పీ చైర్‌పర్సన్లు బిందు, బడే నాగజ్యోతి, జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ రావు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవిందు నాయక్ తదితర బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ జయంతి పురస్కరించుకుని సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, మహిళలకు చీరలు కేసీఆర్ కానుకగా అందించి, అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గండ్ర జ్యోతి మాట్లాడుతూ, మహాత్మా గాంధీ స్వతంత్రం తీసుకొచ్చిన మహనీయుడిగా అందరం గుర్తుచేసుకున్నట్లే, ఇవాళ తెలంగాణ తెచ్చిన నాయకుడు తెలంగాణ బాపు కేసీఆర్ అని అన్నారు. కళ్యాణ లక్ష్మి పథకం కేవలం ఒక ప్రభుత్వ పథకం కాదని, ఒక పేద కుటుంబం కన్నీటి నుంచి పుట్టిన మానవీయ ఆలోచన అని పేర్కొన్నారు. భాగ్య తండాలో కీమా నాయక్ కూతురు పెళ్లికి దాచుకున్న డబ్బంతా అగ్నిప్రమాదంలో కాలిపోతే కేసీఆర్ స్పందించి ఆర్థిక సహాయం అందించారని, ఆ ఘటనే కళ్యాణ లక్ష్మి పథకానికి శ్రీకారం చుట్టేలా చేసిందని తెలిపారు. 2014లో రూ.51,116తో మొదలై రూ.1,00,116కు, దివ్యాంగులకు రూ.1,25,000 వరకు ఆర్థిక సహాయం అందించిన ఘనత కేసీఆర్‌ది అని కొనియాడారు. కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ వంటి పథకాలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా కళ్యాణ లక్ష్మి ద్వారా ఆడబిడ్డలకు 13,500 కోట్లు అందించిన నాయకుడు కేసీఆర్ అని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కష్టాలు వస్తాయని కేసీఆర్ ముందే హెచ్చరించారని, ప్రజలు ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఆలోచించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీలో ఘనంగా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

## చైర్మన్ డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి

(హనుమకొండ -- పవర్ దినపత్రిక, అక్టోబర్ 02, 2026)




మహాత్మా గాంధీ జయంతి మరియు భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకొని అక్టోబర్ 2 శుక్రవారం రోజున హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు చైర్మన్ డాక్టర్ పెసరు విజయచందర్ మరియు పాలకవర్గం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ, మహాత్మా గాంధీ భారతీయులందరిచే గౌరవించబడే గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని, ఆయన చూపిన అహింస, సత్యం, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని అన్నారు. గాంధీజీ ఆశయాలను ఆచరించినప్పుడే సమాజంలో శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరుస్తాయని పేర్కొన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి భారతదేశ రెండవ ప్రధానమంత్రిగా దేశానికి విశిష్ట సేవలు అందించారని తెలిపారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ స్ఫూర్తితో ఆయన చురుకుగా పాల్గొన్నారని, 1930లో ఉప్పు సత్యాగ్రహ ఉద్యమంలో భాగస్వామ్యమయ్యారని గుర్తుచేశారు. శాస్త్రి నిజాయితీ, సరళత, మానవతా విలువలకు ప్రతీకగా నిలిచారని అన్నారు.

ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఇ. వి. శ్రీనివాస్ రావు, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, జిల్లా పాలకవర్గసభ్యులు బిల్లా రమణారెడ్డి, బాశెట్టి హరిప్రసాద్, ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, మాటేటి నీరజ, పొన్నాల సంయుక్త, రెడ్ క్రాస్ సిబ్బంది డాక్టర్ జె. కిషన్ రావు, డాక్టర్ టి. మదన్ మోహన్ రావు, డాక్టర్ మొహమ్మద్ తహర్ మసూద్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# గాంధీజీ జయంతి వేడుకల్లో పాల్గొన్న వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్



(వర్ధన్నపేట -- పవర్ దినపత్రిక, అక్టోబర్ 02, 2026)

జాతిపిత మహాత్మా గాంధీ గారి జయంతిని పురస్కరించుకొని ఐనవోలు క్యాంప్ కార్యాలయం నందు గాంధీ గారి చిత్రపటానికి పూలమాల వేసి వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య ఉద్యమ నాయకుడు, అహింస సిద్ధాంతమే ఆయుధంగా ఆంగ్లేయుల కబంధహస్తాల నుంచి భారతదేశ ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన మహోన్నత వ్యక్తి మహాత్మా గాంధీ అని పేర్కొన్నారు. వారి సత్యం, అహింస, సామరస్యంతో కూడిన తత్వాలు నేటి తరానికి కూడా మార్గదర్శకాలని, మనమంతా గాంధీ గారి సిద్ధాంతాలను ఆచరిస్తే సమాజంలో శాంతి, ఐకమత్యం మరింత బలపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐనవోలు మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గూడూరు జయశ్రీ కుటుంబానికి విముక్తి కల్పించాలి

## ప్రజా సంఘాల జెఏసి చైర్మన్ మాదాసి సురేష్



(హనుమకొండ -- పవర్ దినపత్రిక, అక్టోబర్ 02, 2026)

హన్మకొండలోని 52వ డివిజన్ రాంనగర్‌కు చెందిన గూడూరు జయశ్రీ కుటుంబానికి విముక్తి కల్పించాలని ప్రజా సంఘాల జెఏసి జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం బాధితురాలిని బంధించిన ఇంటివద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసనలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జయశ్రీని ఆమె అత్త మీరాబాయితో పాటు భర్త రాధాకృష్ణ అదనపు కట్నం తేవాలని వేధించారని, దీంతో ఆమె వారిపై కేసుపెట్టగా రాంనగర్‌లోని ఇల్లుతో పాటు ఇతర ఆస్తులను నోటరీ డాక్యుమెంట్ ద్వారా రాసిచ్చారని తెలిపారు. పదకొండు రోజుల క్రితం జయశ్రీతో పాటు ఆమె మైనర్ కూతురు తేజస్వినిని గుర్తుతెలియని వ్యక్తులను తీసుకొచ్చి ఇల్లు ఖాళీ చేయాలని బెదిరించారని, వారు నిరాకరించడంతో బలవంతంగా ఇంట్లో అక్రమంగా బంధించి చిత్రహింసలు పెడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బాధితురాలి తరుపున ప్రజా సంఘాల నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం దారుణమని మండిపడ్డారు. వెంటనే జయశ్రీ సమస్యపై ప్రభుత్వం స్పందించాలని, ఎమ్మెల్యే, సీపీ, జిల్లా కలెక్టర్ దృష్టి సారించి గతంలో ఆమెకు రాసిచ్చిన ఇల్లుతో పాటు ఇతర ఆస్తులు ఇప్పించి న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు గట్టిగొప్పుల రాములు, మోటపోతుల అభిజిత్, మాదాసి కట్టమల్లు, గట్టికొప్పుల పద్మ, సంగ సుగుణ, గూడూరు కార్తికేయ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో హరేకృష్ణ ఫౌండేషన్‌తో ఒప్పందం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ పథకం అమలు



(హైదరాబాద్ -- పవర్ దినపత్రిక, అక్టోబర్ 02, 2026)

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని మరింత విస్తృతంగా అమలు చేయడానికి ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారి సమక్షంలో జున్నా సోలార్ సిస్టమ్స్, చైన్ ల్యాబ్స్ ఇండియా సంస్థలు హరేకృష్ణ ఫౌండేషన్‌తో అధికారికంగా ఒప్పందం కుదుర్చుకున్నాయి.

ఈ మేరకు హరేకృష్ణ ఫౌండేషన్ ప్రతినిధులతో పాటు జున్నా సోలార్ సిస్టమ్స్, చైన్ ల్యాబ్స్ ప్రతినిధులు జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి గారి నివాసంలో ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. నాగర్‌కర్నూల్, వికారాబాద్‌లలో ఆధునిక సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ల ఏర్పాటుకు ఈ రెండు సంస్థలు హరేకృష్ణ ఫౌండేషన్‌కు అండగా నిలవనున్నాయి.

నాగర్‌కర్నూల్‌లో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ నిర్మాణం కోసం జున్నా సోలార్ సిస్టమ్స్ సంస్థ సీఎండీ శేఖర్ రెడ్డి, సీఈఓ అనిల్ బాబు తదితరులు కలిసి రూ. 5.17 కోట్ల చెక్కును ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా హరేకృష్ణ ఫౌండేషన్‌కు అందజేశారు.

అదేవిధంగా వికారాబాద్‌లో ఆధునిక సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ఏర్పాటు కోసం చైన్ ల్యాబ్స్ ఇండియా సంస్థ ప్రతినిధి డి. సుమంత్, వైస్ ప్రెసిడెంట్ బుగత సంతోష్ కుమార్ తదితరులు ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా రూ. 4 కోట్ల చెక్కును ఫౌండేషన్ ప్రతినిధులకు సమర్పించారు.

ఈ మంచి కార్యక్రమానికి ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించిన సంస్థల ప్రతినిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి గారు, హరేకృష్ణ ఫౌండేషన్ ప్రతినిధి సత్య గౌర చంద్ర దాస్ స్వామీజీ గారితో పాటు ఇతర ప్రముఖులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు:

వచ్చే డిసెంబర్ 9 నాటికి రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి సెంట్రలైజ్డ్ కిచెన్లను ప్రారంభించేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, నవంబర్ 30వ తేదీలోగా కిచెన్ల నిర్మాణ పనులు వేగంగా ముగియాలని స్పష్టం చేశారు.

ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న సెంట్రల్ కిచెన్లను విద్యార్థులు స్వయంగా సందర్శించేలా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల ట్రాక్ రికార్డును పద్ధతి ప్రకారం నిర్వహించాలని, వారి శారీరక పెరుగుదల, విద్యా పురోగతిని ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. ఆహారంలో అందించే పదార్థాల కేలరీలను లెక్కించేందుకు ప్రత్యేక యాప్‌లను ఉపయోగించుకోవాలని తెలిపారు.

ఉదయం బ్రేక్‌ఫాస్ట్ అందించడం ద్వారా విద్యార్థులు సమయానికి బడికి చేరుకుంటారని, అందించే ఆహార నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలని పేర్కొన్నారు.

స్థానిక ప్రాంతాల ఆహారపు అలవాట్లకు అనుగుణంగా బ్రేక్‌ఫాస్ట్‌ను అందించాలని, ఈ కార్యక్రమం జీవితకాలం నిరంతరం కొనసాగాల్సి ఉన్నందున సెంట్రల్ కిచెన్లను కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానించాలని సూచించారు.

**– ఇర్సడ్ల వంశీకృష్ణ,**
**పవర్ దినపత్రిక, స్టేట్ బ్యూరో**

# వయోవృద్ధుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

## ఐజేయూ మరియు టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఘనంగా నిరసన ర్యాలీ జర్నలిస్టుల డిమాండ్స్ డే సందర్భంగా కలెక్టర్‌కు వినతిపత్రం




(హనుమకొండ -- పవర్ దినపత్రిక, అక్టోబర్ 02, 2026)

శుక్రవారం ఐజేయూ, టీయూడబ్ల్యూజే జాతీయ సంఘం ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా కేంద్రం పబ్లిక్ గార్డెన్స్‌లో జర్నలిస్టుల హక్కుల సాధనకై, సమస్యల పరిష్కారానికై నిరసన ర్యాలీ నిర్వహించారు. రైల్వే పాస్‌లు, ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే హెల్త్ కార్డులు, ఇండ్లు, ఇళ్ల స్థలాలు తదితర డిమాండ్ల సాధనకై ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, హనుమకొండ జిల్లా డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో ఐజేయూ, టీయూడబ్ల్యూజే హనుమకొండ జిల్లా అధ్యక్షులు గడ్డం కేశవమూర్తి హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పాయ్‌కి వినతి పత్రం అందజేశారు. అక్టోబర్ 2 గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రీల జయంతి రోజును జర్నలిస్టుల డిమాండ్స్ డే గా అభివర్ణించారు.

ఈ సందర్భంగా ఐజేయూ, టీయూడబ్ల్యూజే అధ్యక్షులు గడ్డం కేశవమూర్తి మాట్లాడుతూ, ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఐజేయూ, టీయూడబ్ల్యూజే జాతీయ నాయకులు, జిల్లా జనరల్ సెక్రెటరీ సాయిచంద్, జిల్లా ఐజేయూ, టీయూడబ్ల్యూజే ఈసీ సభ్యులు, ప్రజాపక్షం రిపోర్టర్ ముదిగిరి ఓదేలు, ఐజేయూ, టీయూడబ్ల్యూజే పరకాల డివిజన్ జాయింట్ సెక్రెటరీ పెరుమాండ్ల శ్రీనివాస్, బి. ప్రమోద్, రామారావు, సంతోష్, ఆలేటి ప్రవీణ్, ఐజేయూ, టీయూడబ్ల్యూజే సభ్యులు అందరూ పాల్గొన్నారు.

# పర్వతగిరిలో మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



(వర్ధన్నపేట -- పవర్ దినపత్రిక, అక్టోబర్ 02, 2026)

పర్వతగిరి మండల కేంద్రంలో మహాత్మా గాంధీ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు ముఖ్య అతిథిగా హాజరై, విగ్రహాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గారు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ, గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి, సామాజిక సమానత్వం, గ్రామ స్వరాజ్య స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

# గాంధీజీ ఆశయాలను కొనసాగించాలి.

### –కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు రేవూరి జలంధర్ రెడ్డి



(ఆత్మకూర్ - పవర్ న్యూస్ , అక్టోబర్ 02 ) :

మహాత్మా గాంధీ ఆశయాలను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కొనసాగించాలని ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవూరి జలంధర్ రెడ్డి అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వృద్ధులకు పిల్లలకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జలేందర్ రెడ్డి మాట్లాడుతూ సత్యం, ధర్మం, అహింస,సేవ మార్గాలే మానవాళికి అవసరమని బోధించిన మహా వ్యక్తి గాంధీజీ అని కొనియాడారు. ఆయన చూపిన మార్గాన్ని అనుసరించినప్పుడే ఆయనకు మనం ఇచ్చిన ఘనమైన నివాళి అని జలంధర్ రెడ్డి అన్నారు. స్వాతంత్ర కోసం బ్రిటిష్ వారి పైన అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు మహాత్మా గాంధీ అని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కమలాపురం రమేష్, జిల్లా కార్యదర్శి చిదిరాల శ్రీనివాస్ రెడ్డి, ఆత్మకూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు తాళ్ళ కిరణ్ ,మాజీ జెడ్పిటిసి కక్కర్ల రాధిక రాజు, మాజీ ఎంపీపీ మార్క సుమలత రజనీకాంత్ గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు ,బీసీ సెల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ చిమ్మని దేవరాజ్ ,మాజీ పిఎసిఎస్ డైరెక్టరలు రేవూరి జయపాల్ రెడ్డి, కాడబోయిన రమేష్, గ్రామ ఉపాధ్యక్షుడు గంగి నేని సతీష్, నాయకులు వడ్డేపల్లి ప్రసాద్, అల్వాల రవీందర్ మంతు ర్తి రవి, ఎగితే లింగయ్య, పొనుగోటి సత్యనారాయణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మ్యాజిక్ వరల్డ్‌లో దివి సందడి

## సోషల్ మీడియాలో ఫొటోలు ట్రెండింగ్



అమెరికా పర్యటనలో నటి, బిగ్‌బాస్ బ్యూటీ దివి సందడి చేస్తోంది. న్యూయార్క్‌లోని హ్యారీ పోటర్ మ్యూజియాన్ని ఆమె తాజాగా సందర్శించింది. అక్కడి ప్రత్యేక ఆకర్షణలను ఆస్వాదిస్తూ ఫొటోలకు పోజులిచ్చింది. ఇందుకు సంబంధించిన ఫొటోలను తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేయడంతో అవి వైరల్‌గా మారాయి. హ్యారీ పోటర్ సినిమాలంటే అభిమానుల్లో ఉండే క్రేజ్ ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆ సినిమాల్లో కనిపించే మాయాజాల ప్రపంచాన్ని దగ్గరగా చూసే అవకాశం దివికి దక్కింది. మ్యూజియంలోని హ్యారీ పోటర్‌కు సంబంధించిన సెట్స్, వస్తువులు, ప్రత్యేక ప్రదర్శనలను ఆమె ఆసక్తిగా వీక్షించినట్లు ఫొటోలను బట్టి తెలుస్తోంది.మ్యూజియంలో దివి తీసుకున్న ఫొటోలు సోషల్ మీడియాలో అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. అమెరికా పర్యటనలో భాగంగా కొత్త ప్రదేశాలను సందర్శిస్తూ, తన ట్రావెల్ మూమెంట్స్‌ను అభిమానులతో పంచుకుంటోంది. తాజాగా హ్యారీ పోటర్ మ్యూజియం ఫొటోలు షేర్ చేయడంతో నెటిజన్లు తమదైన శైలిలో కామెంట్లు చేస్తున్నారు.



# పారిస్‌లో ఐశ్వర్య మ్యాజిక్

## బ్లాక్ డ్రెస్‌లో మెరిసిన మాజీ ప్రపంచ సుందరి

మాజీ ప్రపంచ సుందరి, బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఐశ్వర్య రాయ్ తాజాగా పారిస్ ఫ్యాషన్ వీక్‌లో సందడి చేసింది. బ్లాక్ కలర్ డ్రెస్‌లో స్టైలిష్‌గా కనిపిస్తూ ఫ్యాషన్ ఈవెంట్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆమె లుక్‌కు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి. 52 ఏళ్ల వయసులోనూ ఐశ్వర్య రాయ్ తన గ్లామర్‌తో అభిమానులను ఆకట్టుకుంటోంది. అయితే తాజాగా ఆమె లుక్‌పై నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. ఐశ్వర్య గతంతో పోలిస్తే చాలా మారిపోయిందంటూ కొందరు కామెంట్లు చేస్తుండగా.. మరికొందరు ఆమె ఇప్పటికీ ఎంతో అందంగా ఉందంటూ ప్రశంసిస్తున్నారు. పారిస్ ఫ్యాషన్ వీక్‌లో ఐశ్వర్య రాయ్ పాల్గొన్న ఫొటోలు సోషల్ మీడియాలో విస్తృతంగా షేర్ అవుతున్నాయి. తన ప్రత్యేకమైన స్టైల్‌తో మరోసారి ఫ్యాషన్ ప్రియుల దృష్టిని ఆకర్షించింది.



# సితార స్పీడ్‌కు ఫ్యాన్స్ ఫిదా

## మూవీ ప్రమోషన్‌లో సరికొత్తగా

సూపర్‌స్టార్ మహేష్ బాబు గారాల పట్టి సితార ఘట్టమనేని సోషల్ మీడియాలో ఎప్పుడూ సందడి చేస్తుంటుంది. డ్యాన్స్ వీడియోలు, వెకేషన్ వ్లాగ్స్‌తో తనకంటూ ప్రత్యేక ఫాలోయింగ్ సంపాదించుకున్న సితార.. తాజాగా సరికొత్త యాంగిల్‌లో కనిపించి అందరినీ ఆకట్టుకుంది. ఫహాద్ ఫాజిల్ నటించిన 'డోంట్ ట్రబుల్ ద ట్రబుల్' సినిమా ప్రమోషన్‌లో భాగంగా ఆమె చేసిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది.

### మాస్ తెలంగాణ యాసలో..

ఇప్పటివరకు ఎక్కువగా ఇంగ్లిష్‌లో మాట్లాడే సితార.. ఈసారి పక్కా తెలంగాణ యాసలో మాట్లాడి ఆకట్టుకుంది. ఎలాంటి కృత్రిమత్వం లేకుండా హైదరాబాదీ స్లాంగ్‌లో ఆమె పలికించిన మాటలు నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. 'ఆగు.. ఇటు రా', 'ఇట్లానా.. అట్లానా' అంటూ ఆమె చెప్పిన డైలాగ్స్‌కు మంచి స్పందన వస్తోంది.

### సారా పాలేకర్‌తో కలిసి..

'డోంట్ ట్రబుల్ ద ట్రబుల్'లో మ్యాజిక్ చేసే పాత్రలో నటించిన సారా పాలేకర్‌తో కలిసి సితార ఈ ప్రమోషనల్ వీడియో చేసింది. సారా మ్యాజిక్ ట్రిక్స్ చేస్తుండగా.. సితార ఇచ్చిన సహజమైన రియాక్షన్స్ వీడియోకు మరింత ప్రత్యేకతను తీసుకొచ్చాయి. గ్లోబల్ స్కూలింగ్ నేపథ్యంలో పెరిగిన సితార ఇలా అచ్చమైన తెలంగాణ యాసలో మాట్లాడటం కొత్తగా అనిపించడంతో ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# నేహా చీరకట్టు.. నెటిజన్లు ఫిదా

: నటి నేహా శెట్టి తాజాగా చీరకట్టులో మెరిసింది. సంప్రదాయ లుక్‌లో అందంగా ముస్తాబై దిగిన ఫొటోలను తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేసింది. సింపుల్ అండ్ స్టైలిష్ లుక్‌లో నేహా శెట్టి ఆకట్టుకుంటుండ టంతో ఈ ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. చీరలో నేహా లుక్‌కు అభిమానులు ఫిదా అవుతున్నారు. సంప్రదాయ వస్త్రధారణలోనూ తన గ్లామర్‌ను ప్రత్యేకంగా చూపిస్తూ ఫొటోలకు పోజులిచ్చింది. ఆమె ఫొటోలను చూసిన నెటిజన్లు అందంగా ఉందంటూ కామెంట్లు చేస్తున్నారు. సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ యాక్టివ్‌గా ఉండే నేహా శెట్టి.. ఎప్పటికప్పుడు తన ఫ్యాషన్ ఫొటోలను అభిమానులతో పంచుకుంటూ ఉంటుంది. తాజాగా చీరకట్టులో షేర్ చేసిన ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.





# గ్లామర్‌కు కాస్ట్లీ టచ్

## ఆలియా కొత్త లుక్ వైరల్

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఆలియా భట్ మరోసారి తన స్టైలిష్ లుక్‌తో సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. సిల్వర్ సీక్విన్ ఫ్లోరల్ కో ఆర్డ్ సెట్, ఖరీదైన ఆభరణాలు, గ్రీన్ హీల్స్‌తో అభిమానులను ఆకట్టుకుంది.ఆలియా ధరించిన 'ఆషిష్' బ్రాండ్ సిల్వర్ సీక్విన్ కోఆర్డ్ సెట్ విలువ సుమారు రూ.2.10 లక్షలు. ఇందులో టాప్ రూ.1.15 లక్షలు, మ్యాచింగ్ మినీ స్కర్ట్ రూ.95 వేలుగా ఉంది. డియోర్ ఫ్లోరల్ రింగ్ (రూ.4.30 లక్షలు), మార్ని క్రిస్టల్ చోకర్ (రూ.62 వేలు), స్టాక్డ్ రింగ్స్ (రూ.50 వేల నుంచి రూ.2.50 లక్షలు) ధరించి లుక్‌ను మరింత ప్రత్యేకంగా తీర్చిదిద్దింది.మనోలో బ్లాహ్నిక్ గ్రీన్ హీల్స్ (సుమారు రూ.72 వేలు)తో ఆలియా స్టైలిష్‌గా మెరిసింది. డ్రస్ నుంచి ఆభరణాలు, పాదరక్షల వరకు ఆమె ఎంపిక ఫ్యాషన్ ప్రియులను ఆకట్టుకుంటోంది.




# సిగ్మా బ్యూటీ స్టైల్ షో

## అందర్నీ ఆకట్టుకున్న ఆరడుగుల అందం

నటి ఫరియా అబ్దుల్లా తాజాగా సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫొటోలు ఆకట్టుకుంటున్నాయి. ఆమె నటించిన 'సిగ్మా' మూవీ అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఫరియా కొన్ని ఫొటోలను తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేసింది. స్టైలిష్ లుక్‌లో ఫరియా ఫొటోలకు పోజులిచ్చింది. సినిమా విడుదలకు ముందు ప్రమోషనల్ కార్యక్రమాలతో సందడి చేస్తున్న ఆమె.. తాజాగా షేర్ చేసిన ఫొటోలతో అభిమానులను ఆకట్టుకుంది. ఈ పిక్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి. 'సిగ్మా' చిత్రంపై ఇప్పటికే ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. విడుదల నేపథ్యంలో చిత్ర బృందం ప్రమోషన్స్‌ను ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా ఫరియా కూడా తనదైన శైలిలో సినిమాను ప్రమోట్ చేస్తూ అభిమానులను అలరిస్తోంది.